క్లుప్తంగా

గ్రామాభివృద్ధికి రూ.50వేలు అందజేత



రూ.50వేలు అందజేస్తున్న ఎల్ఐసీ అధికారులు

చెన్నూర్‌రూరల్: మండలంలోని సుందర సాల గ్రామాభివృద్ధికి రూ.50వేల చెక్కును బుధవారం ఎల్ఐసీ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ విశ్వేశ్వర్ అందించినట్లు సర్పంచ్ పాగె రాజమల్లు తెలిపారు. గ్రామంలో రూ.50లక్ష లతో 50పాలసీలు సేకరించినందుకు గాను గ్రామాన్ని ఎల్ఐసీ బీమా గ్రామంగా ప్రకటిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.50 వేల చెక్కును అందజేశారు. గ్రామం బీమా గ్రామంగా ఎంపికయ్యేందుకు కృషి చేసిన ఏజెంట్ శ్రీదర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్ర మంలో చెన్నూర్ బ్రాంచ్ మేనేజర్ మార్కం డేయ శర్మ, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర, డెవలప్‌మెంట్ అధికారి నరేష్, పం చాయతీ కార్యదర్శి వంశీధర్ పాల్గొన్నారు.

సాంకేతిక విద్య అందించాలి

లక్సెట్టిపేట: విద్యార్థులకు సాంకేతిక విద్యను పూర్తిస్థాయిలో అందించాలని మండల విద్యా ధికారి రవీందర్ అన్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్ర మంలో మాట్లాడారు. ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న పాఠశాలల నుంచి ఇద్ద రిని ఎంపిక చేసి అవగాహన కల్పించారు. దండేపల్లి, జన్నారం, లక్సెట్టిపేట పాఠశాలల నుంచి 65మంది ఉపాధ్యాయులు హాజర య్యారు. కేంద్ర ప్రభుత్వంతో నియమించబ డిన రిసోర్స్ పర్సన్ ద్వారా రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తామన్నారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోధర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ

కాసిపేట: మండలంలోని ధర్మరావుపేటలో బుధవారం మండల పశువైద్యాధికారి సం పత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించిన గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ చైర్మన్ కొమ్ము అశోక్‌యాదవ్, ఎంపీటీసీ మల్లేష్, మందమ ర్రి మండల ఉపాధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, కాసిపేట మండల నాయకులు పాల్గొన్నారు.

గొడుగులు పంపిణీ



చెన్నూర్: పట్టణంలోని నలగొండ పోచమ్మ వాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి గొడు గులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యా ర్థం గతంలో పాఠశాలలకు బెంచీలు, ఫ్యాన్లు అందజేసినట్లు తెలిపారు. వర్షాకాలంలో విద్యార్థులు పాఠశాలలకు దూరం కావద్దనే ఉద్దేశంతో గొడుగులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్య క్షుడు సుశీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చిం తల శ్రీనివాస్, పెండ్యాల శ్రీకాంత్, నగు నూరి వెంకటేశ్వర్‌గౌడ్, రాపర్తి వెంకటేశ్వర్, సంజయ్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాట	రూ.70
పచ్చిమిర్చి	100
చిక్కుడు కాయ	80
బీరకాయ	60
వంకాయ	50
కాకరకాయ	60
బెండకాయ	50
అలసంద	60
దొండకాయ	70
సొరకాయ	40
ఆకుగోబి	60
పూగోబి	80
క్యారెట్	80
క్యాప్సికం	80
పాలకూర	40
తోటకూర	40
ములక్కాయ	100

- మంచిర్యాలఅగ్రికల్చర్



ఇసుక తోడేస్తున్నారు..!



మంచిర్యాలటౌన్: పట్టణంలోని రాళ్లవాగు నుం చి అక్రమార్కులు ఇసుకను అనుమతులు లేకుండా తోడేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరి నదిలో వరద నీరు ఉండడంతో పాటు, ఇతర వాగులోనూ ఇసు కను తీసేందుకు అవకాశం లేకుండా పోయిం ది. దీంతో అమరవీరుల స్థూపానికి సమీపం లోనే రాళ్లవాగు నుంచి నిత్యం వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నివాసాల మధ్య నుంచి ప్రతిరోజూ వందలాదిగా ట్రాక్టర్లు ఇసు కను తరలిస్తుండగా, జిల్లా కేంద్రంలోనే అన్ని శాఖల జిల్లా అధికారులు ఉంటున్నా, అక్రమం గా తరలించే ఇసుక ట్రాక్టర్లపై కనీస చర్యలు తీసుకోవడం లేదు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



ఇంటి పట్టా అందిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి: పురప్రజల ఏళ్ల తరబడి కోరికను నెరవే ర్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి ము న్సిపాలిటీలోని పలు వార్డుల్లోని లబ్ధిదారులకు బుధ వారం ఇళ్ల పట్టాలు అందజేశారు. ఆయన మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నార న్నారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఇళ్లస్థలాలకు పట్టాలివ్వడానికి ముందుకు రాలేదని, కానీ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజల మనస్సు ఎరిగి పట్టాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా జీవోను జారీ చేశారని గుర్తు చేశారు. ఇళ్ల పట్టాలు అందిస్తుండటంతో పురప్రజల్లో ఆనందం కనబడు తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి పుర ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఆయా వార్డుల పరిధిలో 184మందికి ఎమ్మెల్యే ఇళ్ల పట్టాలు అందజేశారు.

చెక్కుల పంపిణీ..

బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని 36మందికి ఎమ్మెల్యే చిన్నయ్య సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఏఎంసీ ఏరియాలో ఉన్న క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. పలువురికి షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారు లకు కూడా చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, ఆస్మా షేక్, అఫ్సర్, మధు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

మహాధర్నా విజయవంతం చేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తపస్ నాయకులు

చెన్నూర్: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 19శనివారం రోజున హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్‌రావు పిలుపు నిచ్చారు. స్థానిక మండల వనరుల కేంద్రం వద్ద మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో తపస్ నాయకులు నాగరాజు, సాంబయ్య, శ్రీనివాస్, మల్లేశ్, చందు, రాజేందర్, ప్రేమ్‌సాగర్, వినోద్, భాగ్యలక్ష్మి, గీతాబాయి పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

దండేపల్లి: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు నీలే ష్ కచ్వాల్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్ తో ఈ నెల 19న సంఘం ఆధ్వర్యంలో చలో హైద రాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు. ఇం దుకు సంబంధించిన పోస్టర్లను బుధవారం దండేప ల్లిలో ఆవిష్కరించారు. విజయవంతం చేయాలని కోరారు. సంఘ నాయకులు రూపాచారి, మల్లయ్య, ఉమా పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం పోరాటానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న సోమశేఖర్

బెల్లంపల్లి: వర్గీకరణ సాధన కోసం మాదిగ విద్యార్థు లు పాలకులపై పోరాటానికి సిద్ధం కావాలని మాదిగ విద్యార్థి ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్)జాతీయ అధ్యక్షుడు సీహెచ్.సోమశేఖర్ అన్నారు. బెల్లంపల్లి లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకులు మాదిగలను ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నాయన్నారు. హైదరాబాద్‌లో జరిగే సభకు విద్యార్థులు పెద్ద ఎత్తు న తరలిరావాలని కోరారు. వర్గీకరణతోనే జీవితాలు బాగుపడతాయని పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సమ్మయ్య, విద్యార్థి నాయకులు రామ్‌అశోక్, అరుణ్, సుగుణాకర్, రాజ్ కుమార్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్సై రాజవర్ధన్

భీమారం: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ విద్యార్థి సైబర్ నేరాల గురించి తెలుసుకోవాలని ఎస్సై రాజవర్ధన్ అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం మం డల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని, అందులో వచ్చే మెసేజ్ లింక్‌లను ఓపెన్ చేయొద్దని తల్లిదండ్రులకు తెలపా లన్నారు. బ్యాంకు అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌కి వెంటనే స్పందించి, వ్యక్తిగత వివరాలు అం దించొద్దన్నారు. సోషల్‌మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు. బాలికలపై ఎవరైన అసభ్యంగా ప్రవర్తిస్తే, వెంటనే 100కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఇందులో ఉపాధ్యా యులు శ్రీనివాస్, శ్రీమూర్తి, వేణుగోపాల్, రవీం దర్ పాల్గొన్నారు.

బీసీ జనగణన చేపట్టాలి

నస్పూర్: కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జనగణన చేపట్టాలని బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్య క్షుడు గుమ్ముల శ్రీనివాస్ తెలిపారు. ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో ఈ నెల 19న చేపట్టనున్న పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం సీసీసీలోని జీటీ హాస్టల్ ఆవరణలో నాయకులు ఆవిష్కరిం చారు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం నుంచి నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు, పార్టీల కతీతంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి సంఘం లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వనం సత్యనారాయ ణ, నాయకులు కంచర్ల కొమురయ్య, బోడంకి మహేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు ఆయుర్వేద వైద్య శిబిరం

మందమర్రిరూరల్: మందమర్రి పట్టణంలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో గురువారం ఉదయం పది గం టల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆయుర్వే ద వైద్య శిబిరం ఉంటుందని ఏరియా పీఎం శ్యాం సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి అందుబాటులో ఉం టారని, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఎం పేర్కొన్నారు.

రేపు నస్పూర్‌కాలనీలో...

నస్పూర్: పట్టణ పరిధిలోని సీసీసీ నస్పూర్ కాలనీ మనోరంజన్ సముదాయంలో డాక్టర్ మహర్షి ఆధ్వ ర్యంలో 18న ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహించ నున్నట్లు ఏరియా డీజీఎం పర్సనల్ అరవిందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక రోగాలు బీపీ, షుగర్ లాంటి వ్యాధులు, కీళ్ల నొప్పు లు, నడుము నొప్పుల వంటి వాటికి పరీక్షలు చేసి, మందులు ఇవ్వబడునని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బోధకులు కావలెను..!

మందమర్రిరూరల్: స్థానిక మోడల్ స్కూల్లో హవర్లీ బేస్డ్ ప్రతిపాదికన పనిచేయడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6నుంచి 8వ తరగతి వరకు సైన్స్, 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ జువాలజీ సబ్జెక్ట్ బోధించుటకు ఆసక్తి ఉన్న వారు, సంబంధిత స్టడీ పత్రాలతో ఈ నెల 19న స్కూల్లో నేరుగా సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు కరెంట్ సరఫరాకు అంతరాయం

బెల్లంపల్లి: బెల్లంపల్లి 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టే షన్‌లో మరమ్మతులు చేపట్టనున్న దృష్ట్యా ఈ నెల 17వ తేదీ గురువారం విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని డిస్కం బెల్లంపల్లి డివిజన్ డీఈ రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9–30గంటల నుంచి మధ్యాహ్నం 1–30గంటల వరకు మరమ్మతులు జరుగుతాయని తెలిపారు. ఈ కారణంగా 33/11 కేవీ శివాలయం సబ్‌స్టేషన్ పరిధిలోని తాండూర్, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, వేమనపల్లి మండలాల్లోని గ్రామాలకు కరెంట్ సర ఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. వి ద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బొగ్గుబాయి వార్తలు

ఫిట్ కమిటీ ఎన్నిక

బెల్లంపల్లి: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ఫిట్ కమిటీని బుధవారం ఏరియా ఆసుపత్రిలో నిర్వ హించిన సమావేశంలో ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా ఐలయ్య, కార్యదర్శిగా డీఆర్ శ్రీధర్, సహాయకార్యదర్శులుగా శ్రీనివాస్, అన్వేష్, ప్రచార కార్యదర్శులుగా ఉమామహేశ్వర్, పోశం, నాగరత్నం, కోశాధికారిగా పద్మను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. వీరితో పాటు మరో 11మంది కార్య వర్గ సభ్యులను, 15మందిని కౌన్సెల్ సభ్యులుగా ఎంపిక చేశారు.

ఐకే–ఓసీపీ పీవోకు వినతి

జైపూర్: మండలంలోని టేకుమట్ల శివారులో కొన సాగుతున్న ఐకే–ఓసీపీ క్యాంపు ఆఫీసు ను ఇం దారం శివారులోకి తరలించాలని కోరుతూ ఇం దారం ఐకే–ఓసీపీ ప్రాజెక్టు అధి కారి శ్రీనివాస్‌కు ఇందారం వార్డు సభ్యులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఐకే–ఓసీపీలో ఎక్కువ శాతం భూములను ఇందారం వాసులు నష్టపోయారని, టేకుమట్ల శివారులో కొనసాగుతున్న క్యాంపు ఆఫీసును ఇందారం శివారులో పెట్టి ఇందారం గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని పీవో శ్రీని వాస్‌ను వార్డు సభ్యులు షరీఫ్, సాయికృష్ణ, షన్ను, రాకేశ్‌రెడ్డి, శ్రీకాంత్, మహేశ్ కోరారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నెన్నెల: మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన జంగాల్‌పేట, ఖర్జీ, దమ్మిరెడ్డిపేట గ్రామాల్లోని పో లింగ్ కేంద్రాలను బుధవారం బెల్లంపల్లిరూరల్ సీఐ రాజ్‌కుమార్, నెన్నెల ఎస్సై శ్యాంపటేల్‌తో కలిసి పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగిం చుకోవాలని ఆ గ్రామాల ప్రజలకు వివరించారు. ఎన్నికల నియామవళిలో ఉన్న నిబంధనలు కచ్చితంగా అమలు చేసేలా సిబ్బందిని ఆదేశిం చారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని చుట్టు పక్క ప్రాంతాలను కాలికడకన వెళ్లి పరిశీలించారు. ఆ గ్రామాలు, వాగు చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేయాలని నెన్నెల ఎస్సైను ఆదేశించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

జన్నారం: మండలంలోని టీజీపల్లి, మొర్రిగూడ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను నిర్మల్ జిల్లా అద నపు కలెక్టర్ ఎల్.కిషోర్‌కుమార్ బుధవారం పరిశీ లించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, దివ్యాంగుల కోసం ర్యాంపులు, తాగునీటి వసతి తదితర సౌకర్యాలను ఆరా తీశారు. తహసీల్దార్ వన జారెడ్డి, ఆర్ఐ భానుచందర్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షురాలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండ లం చిన్నగోపాల్‌పూర్ గ్రామ పంచాయతీకి చెందిన పలువురు బుధవారం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిన్న గోపాల్‌పూర్ గ్రామ ఉప సర్పంచ్ పెంద్రెం గోపాల్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు లింగాల అశోక్, వినోద్, జుగతి కుర్సెంగ, కొట్నాక మాణిక్‌రావు, నవీన్, కొట్నాక శ్రీను, కృష్ణ, భీమ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రేమ్‌సా గర్‌రావు, సురేఖ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వ ర్యంలో చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎం పీటీసీ డేగ బాపు, పార్టీ నాయకులు ముని, లింగన్న, మేడపట్ల మల్లేశ్, కొట్నాక జంగు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పల్లెపల్లెకు పాదయాత్ర

కాసిపేట: మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నియోజకవర్గ పాదయాత్ర బుధ వారం 4వ రోజు కొనసాగింది. ధర్మరావుపేట గ్రామం నుంచి ప్రారంభమై తాటిగూడ, కొండాపూ ర్, కోనూర్, తంగళ్లపల్లి, కనికలాపూర్, పల్లంగూడ మీదుగా కోమటిచేను చేరుకోగా అక్కడ బస చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్య క్షుడు వేముల కృష్ణ, నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర మహిళా కార్యదర్శి రొడ్డ శారద, నాతరి స్వామి, బెల్లంపల్లి మండల నాయకులు రొడ్డ శ్యాం , ఎంపీటీసీలు పార్వతి మల్లేష్, మెరుగు పద్మ, శంక ర్, కోనూర్ సర్పంచ్ స్వరూప, శ్రీనివాస్, నాయకు లు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం'

భీమారం: ప్రజా సమస్యలను పక్కకు పెట్టి, కేవలం ప్రచారానికే ప్రభుత్వం పరిమితమైందని జిల్లా కాం గ్రెస్ నాయకురాలు రామిళ్ల రాధిక ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. భీమారంలో ఇప్పటి వరకు పీహెచ్‌సీ ఏర్పాటు చేయలేదన్నారు. అత్యవ సర సేవల కోసం రోగులను ఆసుపత్రికి తరలించేం దుకు కనీసం 108అంబులెన్స్‌లు కూడా ఏర్పాటు చేయలేదన్నారు.

గడపగడపకూ పీఎస్సార్

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ కాలనీలో మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ బుధవారం గడపగడపకూ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధిని వివరించారు. మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు తెలిపారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి



మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలో నివాళులు

రామకృష్ణాపూర్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతిని బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గద్దెరాగడితో పాటు ఆర్కే పీలోని పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాజ్‌పేయి సేవలను కొనియాడారు. పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు పత్తి శ్రీనివాస్, పట్టణ అధ్య క్షుడు మహంకాళి శ్రీనివాస్, ఆరుముళ్ల పోషం, వేముల అశోక్, వైద్య శ్రీనివాస్, పాలరాజు, రాజశే ఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం లో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్య దర్శి రజనీశ్ జైన్, జిల్లా కార్యదర్శి మాస్ రజిని, అసెంబ్లీ కన్వీనర్ తోట మల్లికార్జున్, ఎస్సీ మోర్చా జిల్లా జిల్లా కార్యదర్శి నాగుల రాజన్న, బిజెపి పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, పట్టణ కార్య దర్శి ఆరందుల శ్రీనివాస్, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు రాకేశ్ రెన్వా, వైస్ ప్రెసిడెంట్ రెడ్డిమల్ల అశోక్, బల్ల రవికుమార్, తరుణ్ సింగ్ పాల్గొన్నారు.


కళాశాల సమస్య పరిష్కారానికి కృషి



ఫర్నీచర్ అందజేస్తున్న రామ్మోహన్‌రావు

దండేపల్లి: భూ వివాదంతో పక్కా భవన నిర్మాణ పనులు నిలిచిపోయిన దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్య పరిష్కారానికి తనవం తుగా కృషి చేస్తానని మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ పుస్కూ ్కరి రామ్మోహన్‌రావు తెలిపారు. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ కార్యాలయానికి పుస్కూరి ఫౌండే షన్ ద్వారా బుధవారం ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కాలేజీ సిబ్బంది, స్థానిక నాయకు లు కళాశాల భూ సమస్యను గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన కళాశాల భూ యజమాని వెంకటరమణ ఇంటికి వెళ్లి, ఆయనతో మాట్లాడారు. అతడి డిమాండ్లను తెలుసుకున్నారు. విషయాన్ని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు బోయిడి వెంగళరావు, బొలిశెట్టి సత్తన్న, నక్క కిషన్, ముత్యాల శంకరయ్య, ఈశ్వర్ నాయక్, పెరుమాం డ్ల శంకర్ గౌడ్, మామిడి లింగన్న, బొమ్మన మహే ష్, పసర్తి అశోక్, బియ్యాల తిరుపతి, బానాల రమే ష్ తదితరులు ఉన్నారు.

నిలిచిన నీటి సరఫరా



భీమారం: మండలంలోని తాళ్లగూడెంలోని ప్రజలకు మంచినీటిని అందించే బోరుబావి మోటారు కాలిపోవడంతో 20రోజుల నుంచి నీటి సరవరా నిలిచిపోయింది. దీంతో స్థానికులు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. తాళ్లగూడెం లోని ఎల్లమ్మ గుడివద్ద ఏర్పాటు చేసిన నీటిపథకం బోరుమోటారు కాలిపోవడంతో దానికి అధికారులు మరమ్మతు చేపించడంలేదని ప్రజలు తెలిపారు. దీంతో ఆరెపల్లి రోడ్డులోని బోరువద్దకి వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. వర్షాలు లేని కారణంగా నీటి కోసం నానా కష్టాలు పడుతున్నామని తెలిపారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకొని వెం టనే బోరుబావి మోటారుకి మరమ్మతు చేపట్టి నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

'ప్రజలకు పథకాలు వివరించాలి'

జన్నారం: బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని, బీఆర్ ఎస్ నిర్మల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుమన్‌బాయి అన్నారు. మండలంలోని రాం పూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, గ్రామాల్లో బుధవారం పర్యటించారు. సమస్యలు గురిం చి అడిగి తెలుసుకున్నారు.

'19న నీగానమే నా ప్రాణము'

దండేపల్లి: మండలంలోని గూడెం శ్రీ అభి నవ శబరిమలై శ్రీ అయ్యప్పస్వామి దేవాల యంలో ఈ నెల 19న అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సేవాసమితి ఉమ్మడి ఆదిలాబాద్ శాఖ ఆధ్వర్యంలో 'నీ గానమే.. నా ప్రాణము' అఖండ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప దీక్షా ప్రచార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రవర్తుల పురు షోత్తమాచార్యులు తెలిపారు. ఇందుకు సం బంధించిన పోస్టర్లను బుధవారం అయ్యప్ప ఆలయం వద్ద ఆవిష్కరించారు.

మహాలక్ష్మీ ఆలయ వార్షికోత్సవం

భీమారం: మండల కేంద్రంలోని మదిరాజ్ వీధిలో గల మహాలక్ష్మీ ఆలయం 5వ వార్షికోత్సవాన్ని బుధవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయంలో ఉదయం నుం చి పలు కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు హోమం జరిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తు లకు అన్నప్రసాదాలు అందజేశారు.

ఎలక్ట్రికల్ ఉద్యోగులకు సన్మానం

రామకృష్ణాపూర్: స్వాతంత్ర్య వేడుకల్లో భా గంగా బెస్ట్ ఎంప్లాయీ అవార్డు పొందిన ఎల క్ట్రికల్ డిపార్ట్‌మెంట్ స్థానిక ఏఈ జయకృష్ణ, జేఎల్ఎం కరుణాకర్‌రెడ్డిని బుధవారం ఎల క్ట్రికల్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

రైస్‌మిల్ తనిఖీ

జన్నారం: మండలంలోని కలమడుగు గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ మోడ్రన్ రైస్‌మిల్‌ను తహసీల్దార్ వనజారెడ్డి బుధ వారం తనిఖీ చేశారు. మిల్లులోని ధాన్యం నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్‌ను గడువులోగా ఇవ్వా లని మిల్లు యజమానికి సూచించారు.

విద్యార్థులకు ప్రేరణ తరగతులు

జన్నారం: రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల, రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ ఇంగ్లిష్ మీడియం ఉన్నతపాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రేరణ(మోటివేషన్) తరగతు లు నిర్వహించారు. తల్లిదండ్రుల వద్ద, ఉపా ధ్యాయుల వద్ద పిల్లలు ఎలా ఉండాలి అనే అంశాలను గురించి మోటివేషనల్ స్పీకర్ రంజిత్ అనీష్ విద్యార్థులకు వివరించారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన

కాసిపేట: మండలంలో ఎంపీడీఓ ఎం .ఏ.ఆలీం ఆధ్వర్యంలో బుధవారం ఇంటిం టికీ తిరుగుతూ గృహలక్ష్మి దరఖాస్తుల లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.